'కంటి వెలుగు' దేశానికే ఆదర్శం



చిట్యాల: కంటి వెలుగు శిబిరంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



మొగుళ్లపల్లి: శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శం అని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జడలపేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకుని ఉచితంగా అద్దాలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ గణపతి, స్థానిక సర్పంచ్ కామిడి రత్నాకర్‌రెడ్డి, ఎంపీడీఓ రామయ్య, ఎంపీఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి మానస, మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, వైద్య సిబ్బంది డాక్టర్ మౌనిక, డాక్టర్ మహేశ్వరీ, సంగీత, సంధ్య, రాజేందర్, దేవేంద్ర, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని జెడ్పీటీసీ జోరుక సదయ్య అన్నారు. గురువారం మండలంలోని పర్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యాధికారిని నాగరాణి, నవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ జోరుక ప్రేమలతతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదలకు వరం కంటి వెలుగని గ్రామంలో ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి వెలుగు తెలంగాణ రాష్ట్రంలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఈ పథకం రూపుదిద్దుకుందన్నారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దండ వెంకటేశ్వర్‌రెడ్డి, కట్ట విజేందర్‌రెడ్డి, వైద్య సిబ్బంది,అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



టేకుమట్ల: బండపల్లిలో..

టేకుమట్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నామని రాజేందర్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని బండపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు శిబిరంలో 107 మందికి కంటి పరీక్షలు చేసి, 38మందికి కంటి అద్దాలను అందించి, 45మందికి ఆర్డర్ చేసి, 15మందిని రెఫర్ చేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆశాజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆప్తాల్మిక్ డాక్టర్ తిరుపతి, డాక్టర్ రవి, పంచాయతీ కార్యదర్శి నిర్మల, ఏఎన్ఎం శిరీషా, స్వరూప, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకెళ్లాలి



మాట్లాడుతున్న శ్రావణ్

కాటారం: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకెళ్తే జీవితంలో ఉన్నత స్థానంలో నిలుస్తారని ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రావణ్ సూచించారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర, బాలికల పాఠశాలలో గురువారం పదవతరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. నిపుణులు శ్రావణ్ పలు అంశాలపై విద్యార్థులకు 10 జీపీఏ సాధించడం ఏలా అనే అంశంపై అవగాహన కల్పించి పరీక్షలపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. క్రమశిక్షణ, ప్రణాళికతో చదివితే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు బాగా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వంగళ రాజేంద్రచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ గొర్రె సాగర్

చిట్యాల: మండల అధికారులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని గొర్రె సాగర్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలు శాఖల అధికారులతో ప్రగతి నివేదికలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అధికారులు గ్రామంలో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించే విధంగా పని చేయాలని కోరారు. వచ్చే వేసవి కాలంలో ప్రజలకు తాగు నీటి ఎద్దడి లేకుండా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య, తహసీల్దార్ సమ్మయ్య, పీఏసీఎస్ చైర్మన్ క్రాంతి కుమార్‌రెడ్డి, అధికారులు రవికుమార్, అనిల్‌కుమార్, సునీల్, డాక్టర్ మౌనిక, డాక్టర్ మహతి, లలిత, జయప్రద, హలీం పాషా, మండల కో ఆప్షన్ సభ్యులు రాజ్‌మహ్మద్, వివిధ గ్రామాల ఎంపీటీసీలో పాటు తదితరులు పాల్గొన్నారు.

మండల సభకు హాజరుకాని సర్పంచ్‌లు

గ్రామాలలో చేసిన పనులకు బిల్లులు రాక అప్పుల బాధతో కొట్టుమిట్టులాడుతున్న కనీసం పట్టించుకున్న పాపాన లేదని అందుకే మండల సభకు హాజరుకాలేకపోతున్నమని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు కామిడి రత్నాకర్‌రెడ్డి, సిద్దంకి భాస్కర్ పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు తెచ్చి అధికారుల చేప్పిన పనులు చేస్తే తమకు మిగిలేది వేధింపులేనని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించాలని సర్పంచ్‌లు డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

టేకుమట్ల(రేగొండ): కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రేగొండ మండలంలోని గోరికొత్తపల్లి, నిజాంపల్లి, గాంధీనగర్, కొత్తపల్లి, కోనరావుపేట, వెంకటేశ్వర్లపల్లి, సుల్తాన్‌పూర్, జంషేడ్‌బేగ్‌పేట్‌లో మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య ఆధ్వర్యంలో గురువారం హాథ్ సే హాథ్ జోడో యాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. అనంతరం సత్యనారాయణరావు మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగుల, రైతు ఆత్మహత్యలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500లకే వంట గ్యాస్, సొంతింటి నిర్మాణానికి రూ.5లక్షల నగదు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గూటోజు కిష్టయ్య, కనకం రమేష్, భువనసుందర్, పత్తి తిరుపతి, బానోతు రవీందర్, కిరణ్, వీరేందర్, గండి తిరుపతి పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన



నర్సరీ పరిశీలిస్తున్న ఎంపీడీఓ

మహదేవపూర్: మండలంలోని బొమ్మపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన నర్సరీని, బృహత్‌పల్లె ప్రకృతి వనం పనులను ఎంపీడీఓ రవీంద్రనాథ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీలో మొక్కల పెంపకం, షేడ్ నెట్ ఏర్పాటుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున నర్సరీలో పెంచే మొక్కలకు ఉదయం, సాయంత్రం వేళలో వన సేవక్ ద్వారా తప్పనిసరిగా రెండు మార్లు నీటిని పట్టించాలన్నారు. నర్సరీలో పెంచే మొక్కలలో వంద శాతం మొక్కలు పూర్తిగా బతికేటట్లు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా బృహత్ పల్లె ప్రకృతిలో నాటిన మొక్కలు పెరగడంపై గ్రామపంచాయతీ సర్పంచ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీఓ రమేష్, బొమ్మపూర్ సర్పంచ్ పద్మా రవీందర్, పంచాయతీ కార్యదర్శి రాజు, తదితరులు ఉన్నారు.

బోరు వేయించిన ఎమ్మెల్యే



బోరు పనులు ప్రారంభిస్తున్న వెంకటరాణి

భూపాలపల్లి రూరల్: పట్టణంలోని 5వ వార్డులో ప్రజల మంచినీటి సౌకర్యార్థం బోరు వేయించి నీటి ఎద్దడి తీర్చాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని చిరంజీవి అనే కార్యకర్త కోరాడు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే బోరు మంజూరు చేయించారు. ఈ మేరకు గురువారం బోర్ వేసే కార్యక్రమాన్ని భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు ప్రారంభించారు. వార్డులో నీటి సమస్య తీర్చాలని కోరగానే స్పందించి వెంటనే బోరు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కాలనీ వాసుల తరపున చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, నాయకులు పానుగంటి శ్రీను, మహేందర్, శ్యామ్, శ్రీకాంత్ , నవీన్ మహిళలు పాల్గొన్నారు.

చేయూత



చెక్కు అందజేస్తున్న ఎస్పీ

భూపాలపల్లి అర్బన్: జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో అమలి విశ్వనాథం ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబానికి జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి గురువారం చేయూత నందించారు. రూ.50 వేల చెక్కును జిల్లా పోలీస్ కార్యాలయంలో విశ్వనాథం భార్య రజితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ సురేందర్ రెడ్డి, సీసీ ఫసిద్దిన్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న రవి

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని గోర్లవీడు గ్రామంలో తంగెళ్లపల్లి రాజేందర్ (45) అనారోగ్యంతో మృతి చెందాడు. మృతిచెందిన రాజేందర్‌కు ముగ్గురు పిల్లలు, చిన్న బాబుకు కాళ్లు చేతులు పని చేయవు. గత నెల క్రితం రాజేందర్ తండ్రి కూడా అనారోగ్యంతో మృతి చెందాడు. పేద కుటుంబం అయినందున వారి అంత్యక్రియలు కూడా నిర్వహించుకోలేని పరిస్థితిలో ఉన్నందున కుటుంబ సభ్యులు తీన్మార్ మల్లన్న టీంను సంప్రదించగా రవి పటేల్ ఆర్థిక సాయం అందించి అంత్యక్రియలకు కావలసిన ఏర్పాట్లు దగ్గరుండి చూశారు. ముందుండి అంత్యక్రియలు నిర్వహించిన తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న నాయకులు

మహదేవపూర్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మమత అందించారు. మహదేవ పూర్ గ్రామానికి చెందిన ఒడేటి మల్లారెడ్డికి రూ.1,25000, బొమ్మపూర్ గ్రామానికి చెందిన వెంకటికి రూ.48,000, విజయకు రూ.14,000, ఎడపల్లీ గ్రామానికి చెందిన తిరుమలకు రూ.9,000ల విలువైన చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చెర్మన్ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ బండం పుష్పలత, సర్పంచ్‌లు శ్రీపతి బాపు, ఓడేటి పద్మ, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళ ఇన్‌చార్జ్ కేదారి గీత, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కుంభం పద్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మహేష్, బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అలీం ఖాన్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్, మండల ఉపాధ్యక్షుడు లింగాల రామయ్య, మహిళ అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, నాయకులు అన్కరి ప్రకాశ్, జక్కయ్య, బాపూరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌కు అంతరాయం కలిగిస్తే కేసు



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

మహాముత్తారం: గ్రామాల్లో కొంత మంది వజినేపల్లి నుంచి ములుగుపల్లి, పోలారం వెళ్లే వాగు పొడవున ఉన్న 11కేవీ విద్యుత్ వైర్లకు గుర్తు తెలియని వ్యక్తులు కరెంటు తీగలు వేసి విద్యుత్‌కు అంతరాయం కలిగిస్తున్నారని తమకు సమాచారం అందిందని ఎస్సై సుధాకర్ అన్నారు. అలాంటి వారిని గుర్తించి చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని అన్నారు. కమ్యూనిటీ ప్రోగ్రాంలో భాగంగా గురువారం మహాముత్తారం, వజినేపల్లి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. వాగుపొడవున విద్యుత్ వైర్లువేసి కరెంటుకు అంతరాయం కలిగిస్తున్న వారి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామంలో గుడుంబా, గుట్కా వంటి మత్తుప దార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మంజూల, సీఆర్‌పీఎఫ్, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

బియ్యం అందజేత



బియ్యం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాటారం: మండలంలోని దామెరకుంటకు చెందిన గట్టుమల్లు ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు గురువారం పరామర్శించారు. జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కు దినేశ్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



మహాముత్తారం: మండలంలోని రేగులగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు గురువారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అదే విధంగా పిల్లలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని మెనుప్రకారం అందించాలన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



టేకుమట్ల(రేగొండ): రేగొండ మండల కేంద్రంలో గౌడ ఐక్య వేదిక రేగొండ మండల నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌడకులస్తులు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మ సమ్మయ్యగౌడ్, మోడెం ఉమేష్‌గౌడ్, ఐలి శ్రీధర్ గౌడ్, అంబాల చందుగౌడ్, పబ్బ శ్రీనివాస్, గండు కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

20న బహిరంగ వేలం

మహదేవపూర్: మహాదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈనెల 20వ తేదీన ఉదయం 10 గంటలకు 'తై బజార్-అంగడి' 2023-2024 వార్షిక సంవత్సరానికి గాను బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు సర్పంచ్ శ్రీపతిబాపు తెలిపారు. వేలం పాటలో పాల్గొనాలనే ఆసక్తి కలిగిన వారు గ్రామ పంచాయతీ కార్యాలయంలో 20వేలు నగదు డిపాజిట్‌గా చెల్లించి రశీదుతో మార్చి19తేదీన సాయంత్రం 4గంటలలోపు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. డిపాజిట్ చెల్లించిన వారు మాత్రమే బహిరంగ వేలం పాటలో పాల్గొనుటకు అర్హులని అన్నారు.

జిల్లా కమిటీ ఎన్నిక



భూపాలపల్లి అర్బన్: తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నట్లు రాష్ట్ర సహా అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా చిట్యాల మండల కేంద్రానికి చెందిన మాసు రమేష్, ఉపాధ్యక్షుడిగా జడల్‌పేట గ్రామానికి చెందిన పుట్టకొక్కుల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా రేగొండ మండలం రేపాక గ్రామానికి చెందిన వెంగల రణధీర్ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

యువతి అదృశ్యం

కాటారం: మండలంలోని గారెపల్లికి చెందిన ఓ యువతి(24) అదృశ్యమైనట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి కుటుంబ సభ్యులతో పాటు ఇంట్లో నిద్రించిన సదరు యువతి గురువారం ఉదయం చూసే సరికి కనబడలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో ఆరా తీసినప్పటికి ఆచూకి లభించలేదు. ఈ మేరకు యువతి తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

యాత్రను విజయవంతం చేయండి

వాజేడు: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం వాజేడు మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ నెల 17 వరంగల్‌లో ప్రారంభమై 29న హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభతో జన చైతన్య బస్సు యాత్ర ముగుస్తుందని తెలిపారు. ఈ నెల 19న వాజేడులోని కొమరం భీం సెంటర్లో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ యాత్రలో సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, మాజీ శాసన సభ్యులు జూల కంటి రంగారెడ్డి, గొల్లపల్లి నాగయ్య, పాలడుగు భాస్కర్, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొననున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలపై ధరలతో భారం మోపుతూ దేశ సంపదను టాటా, బిర్లా, అదానీలకు కట్ట బెడుతూ ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. ఈ సమావేశంలో సూడి కృష్ణారెడ్డి, దబ్బ కట్ల లక్ష్మయ్య, కొప్పుల రఘుపతి, బచ్చలి కృష్ణ బాబు ఉన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాలు



బోనాలతో ఆలయానికి చేరుకున్న భక్తులు

టేకుమట్ల: మండలంలోని రాఘవరెడ్డిపేటలో గురువారం పోచమ్మతల్లి బోనాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పోచమ్మతల్లికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాలతో ఆలయ ప్రాంగణం నిండుకుని పండగ వాతావరణం చోటు చేసుకుంది.

నేడు రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు..

రాఘవరెడ్డిపేటలోని నేడు (శుక్రవారం) శ్రీరేణుకా ఎల్లమ్మతల్లి ఉత్సవాలు కొనసాగనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలకు ఆలయాన్ని సిద్ధం చేసి, భక్తులకు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆర్టీసీ బస్సు డిపోకు సహకరించాలి

ఏటూరునాగారం: ఆర్టీసీ బస్సు డిపో, రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ జాడి రామరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ బస్సు డిపో విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఏటూరునాగారం వచ్చినప్పుడు ఎవరు కూడా ఏటూరునాగారంలో కావాలని అడగలేదని, ఇప్పుడు అధికారులు, మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల వల్లనే బస్సు డిపో ఏర్పాటు కావడం లేదన్నారు. చందా జ్యోతి, గండెపల్లి సత్యం, ఈక మహాలక్ష్మి, కర్నె సంపత్ ఉన్నారు.

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సమ్మయ్య

కాటారం: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించిన సరసభ్య సమావేశం వాడీవేడిగా కొనసాగింది. ప్రభుత్వ శాఖల అధికారులు తమ పరిధిలోని పథకాల అమలు తీరు, లబ్ధిదారుల ప్రయోజనాల గూర్చి సభలో చదివివినిపించారు. ఒక్కో శాఖకు సంబంధించిన అంశాలపై ఎంపీటీసీలు అధికారులపై ప్రశ్నల అస్త్రాలు సంధించారు. మండలంలోని సమస్యలపై చర్చిస్తూ పలు శాఖల అధికారులను నిలదీశారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన లక్ష్మిపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి మూడు నెలలు దాటినప్పటికి డబ్బులు రాలేదని దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. జేసీ దృష్టికి తీసుకెళ్లి డబ్బులు అందేలా చూస్తామని వచ్చే సీజన్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని తహసీల్దార్ జీవాకర్‌రెడ్డి తెలిపారు. గ్రామాల్లో మంచినీటి సరఫరా సరిగా జరగడం లేదని మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీరు సరిపోవడం లేదని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. రేషన్ బియ్యం సక్రమంగా రావడం లేదని సరిపడా కోటా ఇవ్వకపోవడంతో లబ్ధిదారులకు అందడం లేదని, కోటా ఏటు పోతుందని ఎంపీటీసీలు ప్రశ్నించారు. గుడుంబా కట్టడి చేస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్టుషాపులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రగతి నివేదిక అందజేయని పలు శాఖల అధికారులపై చర్యలకు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శంకర్‌నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమతమనోహర్, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, వైస్ ఎంపీపీ చీర్ల తిరుమల, ఎంపీటీసీలు తోట జనార్దన్, మహేశ్ రవీందర్‌రావు, జాడి మహేశ్వరీ, ఉడుముల విజయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



మల్లయ్యను సన్మానిస్తున్న నాయకులు

పలిమెల: కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన పలిమెల మండల కేంద్రానికి చెందిన పెద్దింటి మల్లయ్యను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, మండల అధికార ప్రతినిధి వేములవాడ రాజబాపులు గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల రైతుల సమస్యలపై చర్చించి రైతులకు మేలు జరిగే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ తనకు ఈ పదవీ రావడానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.